మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 30.5.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 335 ॥ వెల (Price) రూ.6.50 | చవితి

శుక్రవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-46. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: చవితి రాత్రి 9-12 వరకు. నక్షత్రం: పునర్వసు రాత్రి 9-29 వరకు. వర్జ్యం: ఉదయం 10-02 నుంచి ఉదయం 11-34 వరకు. రాహుకాలం: ఉదయం 10-35 నుంచి పగలు 12-13 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-18 నుంచి ఉదయం 9-10 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-32 వరకు. అమృతకాలం: రాత్రి 7-11 నుంచి రాత్రి 8-43 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

## ఎన్ఐఏ అదుపులో యూట్యూబర్ బీఎస్‌వై?



ఇటీవల పాకిస్థాన్‌కు బైక్‌పై వెళ్లిన సన్నీ యాదవ్

పాక్ టూర్‌కు సంబంధించిన వివరాలపై ఎన్ఐఏ ఆరా

> 7

## 'అమ్మో'రికా!



పగ్గాలు చేపట్టగానే వలస విధానాలపై ట్రంప్ కఠిన ఆంక్షలు

విదేశీ విద్యార్థులు, ఉద్యోగులపై నిబంధనల పేరిట కత్తి

'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' కోసమేనని సమర్థింపులు

> 7

## పాక్‌లో దర్జాగా కసూరీ!

స్వేచ్ఛగా తిరుగుతున్న పహల్గాం సూత్రధారి

పాకిస్థాన్‌లో అణు పరీక్షల వార్షికోత్సవ ర్యాలీ

రాజకీయ నేతలతో వేదిక మీద ఉగ్రవాదులు

పహల్గాం ఉగ్రదాడితో ప్రపంచ వ్యాప్తంగా తన పేరు మార్మోగుతున్నదని కసూరీ వ్యాఖ్య > 7

పహల్గాం ఘటనపై ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకున్నామని, ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసి పాకిస్థాన్ పీచమణిచామని మోదీ సర్కారు ఊదరగొడుతున్నది. కానీ, అదే పహల్గాం దారుణానికి సూత్రధారి మాత్రం ఆ దేశ రాజకీయ నాయకులు, అధికారులతో కలిసి అణ్వస్త్ర పరీక్షల వార్షికోత్సవంలో పాల్గొన్నాడు. అంతేకాదు అదే సభలో ఏకంగా వేదికపై నుంచి 'పహల్గాం ఉగ్రదాడితో ప్రపంచవ్యాప్తంగా నా పేరు మార్మోగుతున్నది' అని కసూరీ జబ్బలు చరుచుకున్నాడు.



భారీగా బడ్జెట్ కేటాయిస్తూ రక్షణ శాఖను బలోపేతం చేస్తున్నామని మోదీ సర్కారు కొట్టుకుంటున్న డప్పు అంతా ఉత్తదేనని తేలిపోయింది. ఆయుధ వ్యవస్థలకు సంబంధించిన కాంట్రాక్టులపై సంతకాలు చేస్తున్నామే తప్ప ఏ ఒక్కటీ తమకు చేరడం లేదని స్వయంగా రక్షణ మంత్రి సమక్షంలోనే వాయుసేన అధిపతి, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర సర్కారు డొల్లతనాన్ని బట్టబయలు చేశాయి.



## డీల్స్ తప్ప డెలివరీల్లేవ్!

- ఆయుధ వ్యవస్థల సరఫరాలో అంతులేని జాప్యం
- ఒక్క ప్రాజెక్టు కూడా సమయానికి పూర్తి కాలేదు
- 83 తేజస్ యుద్ధ విమానాలకు ఒక్కటీ అందలేదు
- సమయానికి ఇవ్వలేనప్పుడు ఒప్పందాలు ఎందుకు?
- రక్షణమంత్రి సమక్షంలో ఐఏఎఫ్ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

> 7

# తెలంగాణ నెత్తిన హిమాచల్ గుదిబండ!

కాంగ్రెస్ 'కరెంట్' అఫైర్స్!

రూ. 6,200 కోట్ల వ్యయం

ఓ ప్రైవేటు కంపెనీకి కాంట్రాక్టు

రాష్ట్రంగాని రాష్ట్రంలో అనువుగానిచోట 2 జలవిద్యుత్తు ప్లాంట్లు

హిమాచల్ ప్రదేశ్‌లో టూవీలర్ కూడా వెళ్లలేని చోట నిర్మాణం

ఎన్టీపీసీ చేతులెత్తేసినా.. సెలి, మియార్ ప్లాంట్లకు రెడీ

ఫీజిబిలిటీ రిపోర్ట్, డీపీఆర్ లేకున్నా ఉబలాటం


ప్రతికూలమైనా పరుగు.. అందులోనూ చీకటికోణం

పెద్దల డైరెక్షన్‌లోనే ఒప్పందం.. 'కమీషన్ల' ఆరోపణలు

ముందలపడని ప్లాంట్లను ముందుపెట్టి వేల కోట్ల లూటీకి స్కెచ్!!

ఇప్పటికే రూ.50 కోట్ల వరకు చేతులు మారాయని ప్రచారం

## జెన్‌కో బోర్డు ఆమోదం లేకున్నా ఖాతానుంచి 26 కోట్లు డ్రా?



## దివాలా రాష్ట్రంతో విద్యుత్తు డీల్‌కు రేవంత్ సర్కార్ ఉబలాటం

రాష్ట్రం కాని రాష్ట్రం! ప్రాంతం కాని ప్రాంతం! చుట్టూ కొండలు, కోనలు, లోయలు! హైదరాబాద్ నుంచి 2000 కిలోమీటర్ల దూరం! ఏడాదిలో 9 నెలలు మంచుతో కప్పబడి ఉండే ప్రాంతం! టూ వీలర్ వెళ్లేందుకూ రోడ్లుండవు! సమీపంలోనే పాకిస్థాన్ సరిహద్దు! అడుగడుగునా వివాదాలు, అడ్డంకులు.. ప్రతికూల పరిస్థితులతో రెండు దశాబ్దాలుగా ఒక్క జల విద్యుత్తు ప్రాజెక్టు కూడా కట్టలేని దుస్థితి!

ప్రజల ఆందోళనలకు తోడు నవరత్న హోదా గల ఎన్టీపీసీ సైతం అక్కడ ప్రాజెక్టులు సాధ్యం కావని చెప్పింది. మోసర్ బేయర్ అనే కంపెనీ ఒప్పందం కుదుర్చుకొని తీరా వదిలించుకునేందుకు నానా తంటాలు పడింది. ఈ ప్రాజెక్టులు సాంకేతికంగా, ఆర్థికంగా సాధ్యం కావన్న వాదనలను ఆ రాష్ట్ర హైకోర్టు కూడా సమర్థించింది.

ఇన్ని అభ్యంతరాలు.. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లోనూ విద్యుత్తు ప్లాంట్లు కట్టేందుకు తెలంగాణ సర్కారు హిమాచల్‌కు పరుగులు పెడుతున్నది. ఆ రాష్ట్రంలో హడావుడిగా సెలి, మియార్‌లో రూ.6200 కోట్లతో రెండు 510 మెగావాట్ల ప్లాంట్లు కట్టేందుకు ఎంవోయూ కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం తెలంగాణ పాలిట గుదిబండగా మారనున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. > 2



## బోరింగ్‌గా ఉన్నరు.. ఖుషీ చేస్తలేరు!

మిస్ వరల్డ్ కంటెస్టెంట్లతో అతిథుల అసహనం

చౌమహల్లా ప్యాలెస్ విందుతోనే మొదలైన వివాదం

మిల్లా మ్యాగీనే కాదు పోటీదారులంతా బాధితులే

విందులో కంటెస్టెంట్లతో అతిథుల అనుచిత ప్రవర్తన

3 రాత్రులు భయంభయంగా గడిపిన మిస్ ఇంగ్లండ్

చూసీచూడనట్టు వ్యవహరించిన నిర్వాహకులు

ఫిర్యాదు చేసినా ఇది కామనేనని పట్టించుకోని వైనం

వివాదం సద్దుమణగడంతో అటకెక్కిన విచారణ

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 29 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీల్లో నిర్వాహకుల కారణంగా తనకు తాను ఒక వేశ్యలా భావించాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేసిన మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ..అంతకుముందు తీవ్ర మనోవేదనకు గురైనట్టు తెలుస్తున్నది. చౌమహల్లా ప్యాలెస్‌లో జరిగిన ప్రభుత్వ విందులో కొందరు ఆమె పట్ల అనుచితంగా ప్రవర్తించడం, నిర్వాహకులు దీనిని పట్టించుకోకపోవడం ఆమెను తీవ్ర మనస్థాపానికి గురిచేసినట్టు సమాచారం. అయితే మ్యాగీ ఒక్కరే కాకుండా పోటీదారులందరూ బాధితులేనని తాజాగా వెల్లడైంది. విందుకొచ్చిన అతిథుల్లో కొందరు పోటీదారులనుద్దేశించి 'మీరు బోరింగ్‌గా ఉన్నారు.. మమ్మల్ని ఖుషీ చేయడం లేదు' అని వ్యాఖ్యానించినట్టు తెలిసింది. తనకు జరిగిన అవమానాన్ని మిల్లా మ్యాగీ తన సహచర కంటెస్టెంట్లతో చెప్పుకోగా వారు కూడా తాము అదే పరిస్థితిని ఎదుర్కొన్నామని గోడు వెళ్లబోసుకున్నట్టు సమాచారం. దీంతో తీవ్ర ఒత్తిడికి గురైన మ్యాగీ ఈ విషయాన్ని నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లిందని, ఆ మేరకు ఫిర్యాదు కూడా చేసిందని > 11వ పేజీలో



తెలంగాణభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబిత, ఎమ్మెల్సీ వాణీదేవి, కార్పొరేటర్ సామల హేమ

# అంచనాలెందుకు పెంచారు?

ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ.80 కోట్లు అన్నారు

ఇప్పుడు రూ.200 కోట్లకు ఎందుకు పెంచారు?

అసలు ప్రభుత్వ విధానమేంటో స్పష్టత ఇవ్వాలి

కేసీఆర్ కట్టించిన గురుకులాల పరిస్థితేమిటి?

సర్కారు బడులను పాలకులు పట్టించుకోరా?

సర్కారుకు మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రశ్న

విద్యావ్యవస్థపై సమీక్షలు చేయరా?: వాణీదేవి

ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ.80 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు రూ.200 కోట్లకు ఎందుకు పెంచారో చెప్పాలి. తెలంగాణలో పేద, బడుగుబలహీన వర్గాల కోసం కేసీఆర్ ఏర్పాటు చేసిన గురుకులాల్లో పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దారుణంగా మారినయి. 'మన ఊరు-మనబడి' పథకం ఈ ప్రభుత్వానికి ఎందుకు నచ్చడంలేదో అర్థమైతలేదు.

\- సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, మే 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటుపై ప్రభుత్వం అంచనాలు ఎందుకు పెంచిందో చెప్పాలని విద్యాశాఖ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురుకులాలు, జిల్లా పరిషత్తు పాఠశాలలు, నవోదయ, కేంద్రీయ విద్యాలయాల సంగతేంటో చెప్పాలని నిలదీశారు. ఈ మేరకు గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అసలు > 3వ పేజీలో

## ఫార్మాసిటీని రద్దుచేస్తే భూములను రైతులకివ్వాలి

ఫ్యూచర్‌సిటీకి ధారాదత్తం చేస్తే ఊరుకోం

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం

భూబాధితుల తరఫున కలెక్టర్‌కు వినతిపత్రం

రంగారెడ్డి, మే 29 (నమస్తేతెలంగాణ) : ఫార్మాసిటీని రద్దుచేస్తే ఆ భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సబితాఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నేతృత్వంలో బీఆర్ఎస్ నేతల బృందం ఫార్మాసిటీ బాధిత ప్రాంతాల రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఫార్మాసిటీపై ప్రభుత్వం పూటకోమాట మారుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫార్మాసిటీని రద్దుచేస్తున్నామని ఆ పార్టీ నేతలు ప్రకటించారని, కానీ ప్రభుత్వం మాత్రం ఫార్మాసిటీని అక్కడే నిర్మిస్తామని కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని గుర్తుచేశారు. ఫార్మాసిటీని రద్దుచేస్తే > 3వ పేజీలో

## ఆర్థిక ఇబ్బందులతో మరో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

లోటస్‌పాండ్ వద్ద ఉరేసుకున్న సాధిక్

'ఉచిత బస్సు'తో గిరాకీ లేక మనస్తాపం

> 2

# రేవంత్ రాజీ అస్త్రం!

సుదర్శన్‌రెడ్డికి పదవిస్తే మిగిలిన బెర్తులు మీ ఇష్టం .. విందులో మీనాక్షీ నటరాజన్ ముందు ప్రతిపాదన

ఢిల్లీ పెద్దల నుంచి సానుకూల స్పందన.. మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం

ఓసీలకు ఒక్క పదవే ఇవ్వాలని నిబంధన.. సందిగ్ధంలో రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు బెర్తులు



హైదరాబాద్, మే29 (నమస్తే తెలంగాణ): మంత్రివర్గ విస్తరణ విషయంలో తన మాట చెల్లుబాటు కాదని సీఎం రేవంత్ రెడ్డికి అర్థమై, అధిష్ఠానానికి సరెండర్ అయినట్టు కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది. ఇన్నాళ్లూ తాను చెప్పినవారికే పదవులు ఇవ్వాలని పట్టుబట్టిన రేవంత్, ఇప్పుడు అధిష్ఠానం నిర్ణయం తనకు శిరోధార్యం అంటూ 'రాజీ' అస్త్రం సంధించినట్టు చెప్తున్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి మాత్రం కచ్చితంగా పదవి ఇవ్వాలని కోరినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్‌తో ఢిల్లీకి రాయబారం పంపినట్టు సమాచారం. ఈ ప్రతిపాదనకు ఢిల్లీ పెద్ద నుంచి సానుకూల స్పందన వచ్చిందని, మంత్రివర్గ విస్తరణ ఓ కొలిక్కి > 11వ పేజీలో

### 'మచ్చిక' మంత్రాంగం!

ఒకేసారి అధిష్ఠానంతో, రాష్ట్రనేతలతో వైరం వద్దనుకున్న సీఎం

మంత్రులను ప్రసన్నం చేసుకునేందుకు రేవంత్‌రెడ్డి యత్నం

> 11

## ప్రభుత్వాన్ని బూతులు తిడుతున్నరు!

వడ్ల కొనుగోళ్ల జాప్యంపై రైతులు కోపంతో ఉన్నరు

మంత్రి ఉత్తమ్ కుమార్ సమీక్షించినా మార్పులేదు

ఒక్క ఇందిరమ్మ ఇంటికీ అనుమతులు ఇవ్వలేదు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అసహనం


తేమ, తాలు పేరుతో మిల్లర్లు దోచుకుంటున్నరు

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవేదన

ఇండ్ల మంజూరులో అధికారుల అలసత్వం: విప్

మంత్రి పొంగులేటి సమీక్షలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై సొంత పార్టీ ఎమ్మెల్యేల అసంతృప్తి > 11

వరంగల్ సమావేశానికి మంత్రి సీతక్క డుమ్మా




## ఆర్టీసీలో యూనియన్లకు చెల్లు?

వాటి స్థానంలో ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డులు

సమస్యలన్నీ వాటి ద్వారానే యాజమాన్యానికి!

కార్మిక సంఘాలను పునరుద్ధరిస్తామన్నది ఉత్తమాటే

కార్మిక నేతలను నిట్టనిలువునా ముంచిన ప్రభుత్వం

వెల్ఫేర్ బోర్డులను రద్దు చేయాలని నేతల డిమాండ్ > 2

## విద్యుత్తు సంస్థలను ప్రైవేటీకరించొద్దు

ఐక్య ఉద్యమం చేపట్టాలని ఎన్సీసీవోఈఈఈ పిలుపు

దేశవ్యాప్తంగా విద్యుత్తు ఉద్యోగుల ఆందోళన > 14

శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్తు కేంద్రంలో నిరసన

